# చింతచిగురు

ఆకలి రంగు చర్మాల్లో రెండెముకలగూళ్ళు నిర్జనమైన మాడుతున్న రోడ్డుమీద వారంట తూలుతూనడుస్తున్నాయి. దరిద్రాన్ని కట్టుకొన్న, తెగమాసిన ఒకగూడు ఆడదానిలా కనబడుతున్నాది. నిరాశనీ మూలుగునీ మోసుకొంటూ ఆడగూడుపక్క నడుస్తున్న, బతుకుచస్తూన్న కళేబరం మొగదానిపోలికలతో కుంటుతున్నాది. కొలిమిలాంటి సూర్యుడిలోంచి బాగాకాలిన యినపవూచల్లాంటి కిరణాలు నుదుటిమీద గుచ్చబడుతున్నాయి.

దారికి రెండుపక్కలా ఎలక్ట్రిక్ స్తంభాలు, టెలిగ్రాఫు స్తంభాలు వరుసగా నిలుచున్నాయి. టెలిగ్రాఫు స్తంభాల్లో కంపించిన గాడ్పు ఓంకారనాదం చేస్తున్నాది. ఎలక్ట్రిక్ స్తంభాల ఒంటికళ్ళు జాలిగా తెల్లగా శూన్యాన్ని పరీక్షిస్తున్నాయి. దారికి ఇరుపక్కలా శ్మశానం అంత ఎడారిలాంటి బయలు క్షణ క్షణానికి విస్తరించుతున్నాది.

ఎముకలగూళ్ళు ఎక్కడనుంచి ఎక్కడికి ఎందుకు ప్రయాణం చేస్తున్నారో చెప్పకోడం బహుసులభం. ఆ ఆకలిరంగు చర్మాలేవాళ్ళు అడుక్కుందుకు బయలుదేరారని అడక్కుండా చెప్తాయి. ఇద్దరూ ఒకరిమీద ఒకరు ఆనుకొంటూ అతి కష్టంమీద అడుగుతీసి! అడుగు వేస్తున్నారు. మొగాడి చేతులోని ఊతకర్ర రోడ్డుని కొలుస్తున్నాది.

గాడిపొయ్యిలాగ రోడ్డు సెగలు చిమ్ముతున్నాది. ఏనాటికి ముగుస్తుందో ఈరోడ్డుమీద జరిగేవంట. ఏకడుపులు

నింపేందుకు జరుగుతున్నాదో ఈవంట. ఇద్దరూ సోలుతూ నడుస్తున్నారు. ఇద్దరూతూలుతూ సాగుతున్నారు. ఇద్దరూ నీరసంగా భూమిలోకి కుంగిపోతున్నారు.

దారిఅంచుమీద జారుతూ నడుస్తున్నారు.

దారిఅంచుమీద జారుతూ నడుస్తున్నారు. కంకర రాళ్ళమీద గుండం తొక్కుతున్నారు. ఎవరో ముందుకు తోస్తూఉంటే ఆశతో సాగుతున్నారు. ఏదో వెనక్కులా గేస్తూఉంటే బాధతో ఆగిపోతున్నారు. మళ్ళీ ఎవరో నెట్టు తూఉంటే పచ్చతనాన్ని ఆలోచించుకొంటూ ముందుగు అడుగేస్తున్నారు.

ఇద్దరిలో ఒకరు మాట్లాడడంలేదు. వాళ్ళ నాలికలు చాలాకాలంనుంచి యుగయుగాలనుంచి పిడచకట్టుకు పోయాయి. ఎండిపోయిన దిగుడుబావుల్లాంటి వాళ్ళగొంతుకలలో నరాలు ఏస్వరాలనీ పలకడంలేదు. నాలికమీద ఆకలివా యించే మాటలు హరించుకుపోతున్నాయి. ఆడగూడు నాలి కని మీదపెదవిమీదుగా పోనిచ్చి తడిచేసుకుంది. చేసుకు న్నట్టు అనుకుంది. మొగాడుభుజంమీద జారుతున్న జోలెని ఎగసన తోసుకొన్నాడు. ఇద్దరూ మాట్లాడకుండా నడుస్తు న్నారు.

రోడ్డుకి ఇరుపంచలా ఉన్న కుక్కగొడుగులాంటి వృక్షరాశి ఉన్నా లేనట్టేఉంది. ఎంతదూరం నడిచారో చెప్ప డంకష్టం. ఊతకర్రకూడా మూగిదయింది. కనుచూపుమే రలో ఒక చింతచెట్టు మాత్రం అభయహస్తాలని

నాలుగుప్రక్కలా చాపి ఏడుకొండలవాడిపోజులో రాదారి పోలీసువాడిలా నించుంది. ఈ ముష్టివాళ్ళ గమ్యస్థానం అదేనని సులువుగా పోల్చుకోవచ్చు.

కిందామీదా పడుతూ ఇద్దరూ చెట్టుకిందకి చేరుకొన్నారు. చెట్టుకింద చేటంతనీడలో కూలబడ్డారు. ఇద్దరూ ఒకేసారి నిట్టూర్చారు. వేడిగా ఒక చెమటబొట్టూ, ఒక కన్నీటిచుక్కా రాల్చారు. ముగ ఆకారం జోలెలోంచి ఒక సీసాతీసింది. కొన్నాళ్ళకిందట అతి విలవైన సీమ చేపనూనె ఆసీసాలో కూర్చొని ఈ దేశంలో దిగింది. ఈ సీసాలో నీళ్ళు పట్టి కాగితంమూత పెట్టి ఇద్దరూ దాచుకున్నారు. మొగాడు బుడ్డితీసి గొంతు తడుపుకున్నాడు. నీళ్ళు వేడెక్కిపోయాయి. సీసాని ఆడదానికి అందిచ్చాడు.

ఎండకి వెరచిన కాకొకటి చెట్టుమీదకదలి ఒక ఎండు బొట్టని రాల్చింది. అది సమంగా ఆడదానిఒళ్ళో పడ్డాది. ఆడది చింతబొట్టని రుచిచూచి ప్రాణాన్ని సర్దుకుంది. మొగాడికి సలహాయిచ్చింది. మొగాడు నిటారుగా నిల్చొని చెయ్యి మీదకెత్తాడు. కొమ్మ అందుకు రాలేదు. ఊతకర్రతో చిగురుని కదిపాడు. జీర్ణించి పోతున్న సత్తువని కూడదీసుకుని పూరాగా కొమ్మని కొట్టాడు. కొంత చిగురు రాలింది, ఆడదాన్ని తినమన్నాడు. ఆడది రెండు చిరు ఆకుల్ని నాలిక మీద పెట్టుకొని చప్పరించింది. తలఊపి చిగురంతా రెండు

చేతులా తీసుకొని నోట్లో కుక్కుకుంది. అతివేగంతో నమిలింది.

మొగాడు మరి ఒక ఆకేనా రాల్చలేక పోయాడు. మొదలు తెగిన చెట్టులా కూలిపోయాడు. మూర్ఛ లక్షణాలు మొగంమీాద పచారుచేస్తున్నాయి. ఆడది సీసాలో నీళ్ళని వాడిమొగంమీాద జల్లబోయింది. మొగాడు కళ్ళువిప్పకుండా ఆడదాన్ని ఆనీళ్ళు తాగమని సంజ్ఞచేశాడు. ఏడ్చి కన్నీళ్ళు రాల్చేందుకు సరిపోయిన సత్తువ ఆడదానిలో ఉంది.